Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్దతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 118 పేజీలు (Pages): 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 13 - 11 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# ఢిల్లీ పేలుడు బాధితులను ఆసుపత్రిలో పరామర్శించిన మోదీ



**న్యూఢిల్లీ:** ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం నాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకో వాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉ ండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది.

## విఐటి - ఏపి విశ్వవిద్యాలయంలో దక్షిణ ప్రాంత కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో

## "ఉన్నత విద్య పునర్వ్యస్థీకరణ ద్వారా భారతదేశం యొక్క $5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఉన్నత విద్య సమావేశం







**అమరావతి, (రాజధాని వార్తలు):** విఐటి – ఏపి విశ్వవిద్యాలయంలో దక్షిణ ప్రాంత కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో "ఉన్నత విద్య పునర్వ్యస్థీకరణ ద్వారా భారతదేశం యొక్క $5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ తోడ్పాటు అందించటం" అనే అంశంపై CII SR ఉన్నత విద్య సమావేశం. ది.12 నవంబర్ 2025 బుధవారం నాడు అమరావతిలోని విఐటి – ఏపి విశ్వవిద్యాల యంలో దక్షిణ ప్రాంత కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో "ఉన్నత విద్య పునర్వ్యస్థీకరణ ద్వారా భారతదేశం యొక్క $5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ తోడ్పాటు అందించటం" అనే అంశంపై CII SR ఉన్నత విద్య సమావేశం 2025ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను స్వాగత ఉపన్యాసంతో డా.ఎస్వీ కోటా రెడ్డి (వైస్ ఛాన్సలర్, విఐటి–ఏపి విశ్వవిద్యాలయం) ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారా లోకేష్ (మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, ఆర్‌టిజి మంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం) హాజరయ్యారు. అయన మాట్లాడుతూ భారతదేశానికి CII SR5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడం ఖాయమని, అసలు ప్రశ్న మనం దానిని ఎంత త్వరగా చేరుకోగలమనేదే అని అన్నారు. భారతదేశం తన ఆశయాన్ని పరిమితం చేసుకో కూడదని, CII SR30 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకోవాలని ఆయన అన్నారు. ఇది నేడు మనం చేపట్టే సంస్కర ణలు, సహకారాలు మరియు పరివర్తనలపై ఆధారపడి ఉం టుందని పేర్కొన్నారు. మేధో మూలధనం మరియు మానవ ప్రతిభ ఈ వృద్ధికి నిజమైన చోదక శక్తి అని ఆయన హైలైట్ చేశారు. "నాకు, ఉన్నత విద్య కేవలం ఒక రంగం కాదు – ఇది ఒక వ్యూహాత్మక స్తంభం" అని ఆయన అన్నారు. 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 54% జనాభా ఉన్న భారతదేశం ప్రపంచంలోని అతి పిన్న వయస్కులలో ఉన్న దేశాలలో ఒకటిగా నిలుస్తోందని అయితే, ఉద్యోగ సామర్థ్యంలో సవాలులు ఎదుర్కొం టుందని తెలియచేసారు. భారతదేశ (మిగతా 2వ పేజీలో)

# పేదలకి సొంతిల్లు ఉండాలనేది నా లక్ష్యం : సీఎం చంద్రబాబు



**అన్నమయ్య జిల్లా, (రాజధాని వార్తలు):** తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్స హిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభిం చారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించారు సీఎం చంద్రబాబు.

**పేదవాడికి సొంతిల్లు ఉండాలి..**

ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటిం చారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు. మహిళలను పారిశ్రామికవేత్త లుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు.

**జగన్‌పై షాకింగ్ కామెంట్స్**

జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ఫైర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహాప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వెలుగులోకి మరో అనుమానిత కారు.. గాలింపు ముమ్మరం


**న్యూఢిల్లీ:** ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్టు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయోగిం చినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10 సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పేలుడు ఘటనతో సంబంధం ఉన్న జైష్ మాడ్యూల్ నుంచి పోలీసులు రాబట్టిన సమాచారం




ప్రకారం టెర్రర్ ఆపరేటివ్స్ అయిన డాక్టర్ ఉమర్, అమీర్‌లు ఢిల్లీ నుంచి మరో రెండు కార్లు సేకరించినట్టు బయటపడింది. ఉగ్ర కుట్రలో ఈ కార్లను ఉపయోగించినట్టు అనుమానిస్తున్నారు.


# భాగస్వామ్య సదస్సుకు సన్నద్ధమైన విశాఖ


**- ఈనెల 14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం - సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణ - దేశ, విదేశాల నుంచి హాజరు కానున్న వివిధ సంస్థల ప్రతినిధులు - పెట్టుబడిదారులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు - సదస్సు వేదికగా సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు - నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు - ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు - రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు - ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల ఎల్లుండి ప్రారంభం కానున్న సదస్సు**









**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్–2025' కోసం విశాఖ సన్నద్ధం అయ్యింది. సదస్సును విజయవంతంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తునారు. అందుకు తగినట్టుగా అధికార యంత్రాగాన్ని సన్నద్ధం చేశారు. 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పు తీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ – ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్–2047' థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

**నవంబర్ 12, బుధవారం :**

బుధవారం ముఖ్యమంత్రి విశాఖ చేరుకున్న అనంతరం భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో సమావేశం అవుతారు. తర్వాత భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఐఐ ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షిస్తారు.

**నవంబర్ 13, గురువారం :**

గురువారం విశాఖలోని నొవటెల్‌లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ – ఇండియా – యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా–యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు.

నవంబర్ 14, శుక్రవారం :

శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిధులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రైడ్' సెషన్ జరగనుంది. మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడు తుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్‌కు (మిగతా 2వ పేజీలో)

# సర్దార్ వల్లభాయ్ పటేల్ మహెూన్నతుడు

## - ఘనంగా సర్దార్ @150 యూనిటీ మార్చ్" ర్యాలీ - సర్దార్ వల్లభాయ్ పటేల్ మహెూన్నతుడని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్







**మైలవరం, (రాజధాని వార్తలు):** మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం" సర్దార్ @150 యూనిటీ మార్చ్" ర్యాలీలో మైలవరం శాసనసభ్యులు పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా ర్యాలీని లక్కి రెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్ నుండి కె యల్ రావు విగ్రహం మైలవరం వరకు పెద్ద ఎత్తున సాగింది. శాసన సభ్యులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. లక్కి రెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్ జరిగిన సమావేశంలో అతిధులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మైల వరం శాసనసభ్యులు మాట్లాడుతూ దేశ చరిత్రలో సర్దార్ వల్ల భాయ్ పటేల్ పేరు స్వర్ణాక్షరాలతో లిఖించవచ్చని అన్నారు. వల్లభాయ్ పటేల్‌ను ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించడం జరిగిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతను సాధించిన మహానేతగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సి ఎ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 దేశీయ సంస్థానాలను భారత రాజ్యాంగంలో విలీనం చేయించడంలో ఆయన అద్భుత కృషి మరువలేనిది అన్నారు. ధైర్యం, తెలివి తేటలు, చర్చా పటిమతో ఈ మహత్తర కార్యక్రమాన్ని పూర్తి చేశారని కొనియాడారు. మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్సి అశోక్ బాబు, డా.లక్కి రెడ్డి హనిమ రెడ్డి ఎల్బిఆర్ సి ట్రస్ట్ బోర్డ్ మెంబర్, జిల్లా యువజన సంక్షేమ శాఖ మేనేజర్ డి సుబ్బారావు కళాశాల ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కె అప్పారావు కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డా.శివ హరి ప్రసాద్ భారతీయ జనతా పార్టీ నాయకులు కొల్లి రాజేశ్వరరావు ఎన్ఎస్ ఎస్ పిఓలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యువత పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో భద్రతా చర్యల పర్యవేక్షణ





**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఢిల్లీలో జరిగిన బాంబు దాడుల నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఆలయంలోని భద్రతా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడి భక్తుల భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, క్షుణ్ణమైన తనిఖీలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, లగేజ్ స్కానింగ్ మరియు అత్యవసర ప్రతిస్పందన చర్యలు వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్క భక్తుడి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలి.

భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం అనుమతించబడదు," అన్నారు. అలాగే సెక్యూరిటీ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి, అన్ని ప్రవేశ ద్వారాల వద్ద భద్రతా తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

# "నెల్లూరులో జరిగిన రోడ్డు ప్రమాద మృతులకు కాకాణి శ్రద్ధాంజలి"



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లాలో ఎన్టీఆర్ నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం అత్యంత దురదృష్టకరం. జిల్లాలో తరచుగా రోడ్డు ప్రమాదాలలో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నా, రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసు అధికారులు నిలు వరించేందుకు చర్యలు చేపట్టకపోవడం ఆక్షేపణీయం. అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టి, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని కోరుకుంటున్నా.. నెల్లూరు రోడ్డు ప్రమాద దుర్ఘట నలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాం క్షిస్తున్నా.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆత్మ శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.., మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా... - కాకాణి గోవర్ధన్ రెడ్డి.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జాతీయ రహదారిపై ఎన్టీఆర్ నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిరి గార్డెన్స్‌కు చెందిన కుటుంబాలను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరామర్శించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం 2వ డివిజన్ సిరి గార్డెన్స్‌కు చెందిన ముగ్గురు మృతి చెందడం దుర దృష్టం.

టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ప్రమా దంలో గాయపడిన నలుగురు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

# నన్ను క్షమించండి.. ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం




**ఢిల్లీ:** రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తాను చేసిన తప్పులకు సారీ చెబుతూ సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేశారు. ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. సర్వీసులో ఉండగా వారి పట్ల తాను అనుచితంగా ప్రవర్తిం చానని, అందుకు చింతిస్తున్నానని వీడియోలో పేర్కొన్నారు. ఆయన వీడియోలో మాట్లాడుతూ.. గతేడాది సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్‌కు గురయ్యాను. ఏం తప్పు చేశాననే అంశంపై తీవ్రంగా ఆలోచించా.. 30 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేశా.. నా సర్వీస్‌లో ఒక్క రూపాయి కూడా అక్రమంగా సంపాదిం చలేదు.. చట్టానికి విరుద్ధంగా ఏనాడూ ప్రవర్తించలేదు.. 2000–2004 వరకు గుంటూరు, విజయవాడలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశా.. గుంటూరు, విజయవాడకు చేసిన సేవలు నన్ను హీరోని చేశాయి, కానీ.. ఒక్క తప్పుతో హీరోగా ఉన్న నేను విలన్‌గా మారిపోయి.. సమాజం పెట్టిన టెస్టులో నేను ఫెయిల్ అయ్యాను. తప్పు చేశాననే భావనతోనే వీఆర్ఎస్‌కు అప్లయ్ చేశాను. 2020లో ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన సమయంలో..ఏబీ వెంకటేశ్వరరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకో వాలని డీజీపీ ఆఫీస్ నుంచి ఫైల్ వచ్చింది. నాకంటే ఏబీ వెంకటేశ్వరరావు ఐదేళ్ల సీనియర్ ఆఫీసర్.. డీజీపీ ఆఫీస్ ఫైల్ ప్రకారమే..ఏబీవీపై చర్యలు తీసుకోవచ్చని చెప్పాను. ఏబీ వెంకటే శ్వరరావు విషయంలో నేను చేసిన తప్పు అర్థమైంది.. ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్ విషయంలోనూ తప్పు జరిగిందంటూ ఏబీ వెంకటేశ్వరరావు, కృష్ణకిషోర్‌కు క్షమాపణలు చెప్పారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు వృత్తి విద్యా కోర్సులు దోహద పడతాయి : విశాఖ ఎంపి ఎం శ్రీ భరత్




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** క్రూజ్ కలనరీ అకాడమీ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ అండ్ టూరిజం (సిసిఎ) ద్వారా విద్యా ర్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశం కలగడం స్వాగతిం చదగిన విషయమని విశాఖ ఎంపి శ్రీ భరత్, టీడీపీ రాష్ట్ర అధ్య క్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కొనియాడారు. క్రూజ్ కలనరీ అకాడమీ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ అండ్ టూరిజం సీసీఎ ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఆరంభ్ 2025 పేరిట బీచ్ రోడ్డు లో ఓ హెూటల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిదులుగా విశాఖ ఎంపి శ్రీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఊర్రుతలూగించాయి. అనంతరం శ్రీ భరత్, పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో విద్యార్థుల భవితకు భరోసా కల్పించే దిశగా అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన క్రూజ్ షిప్పులలో హెూటల్ మేనేజర్మెంట్ ప్లేస్మెంట్ చేస్తున్న సీసీఎను అభినందించక తప్పదన్నారు. వృత్తి విద్యా కోర్సులలో రాణించేం దుకు ఈ కోర్సులు ఎంతగానో దోహత పడతాయన్నారు. గత 10 సంవత్సరాలుగా సీసీఎ ద్వారా దాదాపు 5 వేల మంది యువ తకు ఉద్యోగావకాశం కల్పించడం శుభపరిణామం అన్నారు. రానున్న రోజుల్లో సిసిఎ ద్వారా మరిన్ని ఉద్యోగావకాశలు లభిం చాలని అక్కక్షించారు. అనంతరం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ టెకీ ప్రభాకర్, డైరెక్టర్ అదిబా రూహి సయద్ మాట్లాడుతూ అకాడమీ స్థాపన యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. సిసి ఎ ద్వారా విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వెయ్యడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్డీఎఫ్సి వైస్ ప్రెసిడెంట్ సంధిప్ పట్నాయక్, దొండపర్తి బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్,అకాడమీ ప్రిన్సిపల్ ఉమా మహేశ్వరరావు, ప్లేస్మెంట్ ట్రైనింగ్ మేనేజర్ నమ్మి నితీష్ కుమార్,అడ్మిన్ట్రటివ్ ఆఫీసర్ లోకేశ్వరి కలగాని పాల్గొన్నారు.

## విఐటి - ఏపి విశ్వవిద్యాలయంలో దక్షిణ ప్రాంత కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో

# "ఉన్నత విద్య పునర్వ్యవస్థీకరణ ద్వారా భారతదేశం యొక్క $5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఉన్నత విద్య సమావేశం

మొదటి పేజీ తరువాయి)

నైపుణ్య శక్తిలో 34% మాత్రమే అధికారిక శిక్షణ పొందారు. ఇది దక్షిణ కొరియాలో 96%, జపాన్‌లో 80% మరియు జర్మనీలో 75% గా ఉంది. ఆర్థిక సర్వే ప్రకారం, మన గ్రాడ్యుయేట్లలో 51% మంది మాత్రమే ఉపాధి పొందేందుకు అర్హులు, ఇది విద్య మరియు మార్కెట్ అవసరాల మధ్య స్పష్టమైన అసమతుల్యతను వెల్లడి స్తుంది. ఉన్నత విద్యలో ప్రాథమిక పరివర్తన అవసరాన్ని గుర్తు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణ, పరిశోధన మరియు ఉపాధిని నడిపించే విద్యా పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి కట్టుబడి ఉ ంది" అని నారా లోకేశ్ అన్నారు. CII నిర్వహిస్తున్న ఇటువంటి ఉన్నత విద్యా సమావేశం వంటి సహకార వేదికలు మన యువతను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అవకాశాలకు సిద్ధం చేసే విధానాలు మరియు భాగస్వామ్యాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు. డా.జి.వి. సెల్వం (ఛైర్మన్, సిఐఐ సౌత్ రీజియన్ కాలేజ్ ఎక్సలెన్స్ క్లస్టర్ 2025 మరియు విఐటి విశ్వవిద్యాలయ వైస్ ప్రెసిడెంట్) మాట్లాడుతూ భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు విద్యాసంస్థల సహకారం ఎంతైనా ఉందని తెలియ చేసారు. విద్యార్థులు కృత్రిమ మేధస్సును పరిధికి మించి వాడకూ డదని, అది సహజసిద్ధ ఆలోచన విధానానికి హానికరమని తెలియ చేసారు. ఈ సమా వేశంలో నైపుణ్య అంతరాన్ని తగ్గించడం మరియు గ్రాడ్యుయేట్ ఉపాధిని పెంచడం, పరిశ్రమ–విద్యా సహకారం బలోపేతం, ఉన్నత విద్యా సంస్కరణలలో ప్రపంచ ఉత్తమ పద్ధతులను అవలంబించడం అనే అంశాలపై డా.అశ్విన్ మహాలింగం (ఒకపి అడ్వైజరీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్), ఫిలిప్ అస్మస్ (FyrstGen, UK), ప్రొఫెసర్ కె రత్న షీలామణి (ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్), శరణం నరేంద్ర కుమార్ (వైస్ చైర్మన్, సిఐఐ ఆంధ్రప్రదేశ్), మార్కో మార్చేసి (ఫైర్స్టజెన్, స్విట్జర్లాండ్), ఇంద్రజిత్ ఎ (ఇన్వర్టిజ్), శ్రీకాంత్ వి (ఐసిటి అకాడమీ), దాసరి రామకృష్ణ (ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్), డా.జి పార్థసారధి వర్మ (కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్), రవి కుమార్ రాజు పొత్తూరి (ఫై డేటా సెంటర్స్), ప్రొఫెసర్ ఎస్ రాజారామ్ (త్యాగరాజర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్), డా.శ్రీనివాసరావు గోరంట్ల (విజ్ఞాన విశ్వవిద్యాలయం), డా.ఎం లక్ష్మీ ప్రసాద్ (సుజయ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్), క్లెమెన్స్ కొపీకిన్ (ఫైర్స్టజెన్, స్విట్జర్లాండ్), డా.ఎం.ఎస్.విజయేంద్ర (అమృత విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ డాక్టర్ బెర్ట్రామ్ లోహ్ముల్లర్ (SUTM స్టెయిన్‌బీస్ సెంటర్ ఆఫ్ సస్టెయినబుల్ టెక్నాలజీ & మేనేజ్‌మెంట్), ప్రొఫెసర్ పరుచూరి వెంకటేశ్వరరావు (సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) వంటి ప్రముఖ వక్తలు ప్రసంగించారు.

# భాగస్వామ్య సదస్సుకు సన్నద్ధమైన విశాఖ

మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్‌లో పాల్గొంటారు.

నవంబర్ 15, శనివారం :

సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బ్రహె యిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవు తారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటియర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహి స్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు.

**రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం :**

సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావి స్తోంది.

ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే సింగ పూర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి రోడ్ షోలు, పర్యటనలు నిర్వహించారు. అటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఇతర మంత్రులు దేశ, విదేశాల్లో పెట్టుబడుల కోసం పలు సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. భాగస్వామ్య సదస్సు ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

# నెల్లూరులో ప్రమాదంపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్న మంత్రి నారాయణ






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు ఎన్టీఆర్ నగర్ వద్ద హైవేపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడంపై రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రోడ్డు ప్రమాదం వార్త వినగానే తనను తీవ్రంగా కలిచి వేసిందంటూ మంత్రి నారాయణ విచారం వ్యక్తం చేశారు. గాయాల పాలైన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదాల



నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం



చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా



యంత్రాంగానికి మంత్రి నారాయణ ఆదేశించారు.

## స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటిన నారాయణ విద్యార్థి - అభినందించిన జీఎం వేమిరెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 10 వరకు జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 స్విమ్మింగ్ పోటీలలో నెల్లూరు స్టోన్స్ పేట నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి నారపరెడ్డి గణేష్ బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి విద్యార్థి గణేష్‌ను అభినందించారు. మంగళవారం నగరంలోని స్థానిక స్టోన్ హౌస్ పేట నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో డీజీఎం మధుసూదన్ రెడ్డి, కోర్ డీన్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ సుధాకర్ అధ్యాపకులు, అధ్యాపకత సిబ్బంది పాల్గొని గణేష్ కు పథకాలను బహుకరించి పుష్పగుచ్చాలతో అభినందనలు తెలియజేశారు. అనంతరం డీజీఎం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి సూచనల మేరకు దిశ పేరుతో విద్యార్థులకు చదువులతోపాటు వివిధ రకాల క్రీడా పోటీలు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు అలాగే యోగా వంటి వాటిల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లోకి నారాయణా జూనియర్ కళాశాల స్టోన్ హౌస్ పేట బ్రాంచ్‌కి చెందిన విద్యార్థి గణేష్ 50 మీటర్లు 100 మీటర్లు 200 మీటర్ల స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు.

కోర్ డీన్ శ్రీనివాసులు మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు వారు ఆసక్తి కనపరిచిన రంగాలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు తద్వారా వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి ఆయా రంగాలలో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థి గణేష్ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని నెల్లూరు జిల్లా ప్రతిభను రాష్ట్ర స్థాయిలో చాటి చెప్పడం గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హెూటల్ పరిశ్రమ స్విగ్గి. జొమాటో కంపెనీలు నాశనం చేస్తున్నాయి : అమరావతి హెూటల్ అధినేత కృష్ణారెడ్డి







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద హెూటల్ పరిశ్రమను స్విగ్గి జొమోటో కంపెనీలు నాశనం చేస్తున్నాయని ఈ దోపిడీని అరికట్టాలని గాంధీ విగ్రహానికి నెల్లూరు జిల్లా హెూటల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాష్ట్ర హెూటల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి అనంతరం నెల్లూరు జిల్లాలోనే హెూటల్ నిర్వాహకులు అధినేతలు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీతో వీఆర్సీ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హెూటల్ రంగంపై ఉన్న జీఎస్టీని ఐదు శాతంకి తగ్గించి ఉపశమనం కలిగింది అనుకుంటే స్విగ్గి జొమోటోలు వారికి యాడ్ ఇచ్చిన వారికి 5 శాతం 10 శాతం ఇస్తూ యాడ్లు ఇవ్వని వారికి 32 శాతం అధిక రేట్లు తో ఇబ్బందులకు గురి చేస్తున్నారని హెూటల్ వ్యవస్థతో స్విగ్గి జొమోటోలు విభజించు పాలించు అనే రీతిలో వ్యవహరిస్తున్నాయని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వా దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధం అయ్యామని తెలిపారు. కావున స్విగ్గి జోమోటోల ఆధిపత్యాన్ని తగ్గించి హెూటల్ పరిశ్రమ కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు. రబ్బాని. కుమార్. శ్రీనివాసులు రెడ్డి. భాస్కర్. అశోక్. చైతన్య. గౌస్ బాషా .శ్రావణ్. కళ్యాణ్. మహేష్. నెల్లూరు జిల్లా హెూటల్ అసోసియేషన్ సభ్యులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి నారాయణ

**- ధైర్యంగా ఉండాలని అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి భరోసా**

**- నెల్లూరు ఎన్టీఆర్ నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలిచి వేసిందని విచారం వ్యక్తం చేసిన మంత్రి నారాయణ**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు ఎన్టీఆర్ నగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు మృతిచెందగా, మరి కొంతమందికి తీవ్ర గాయాలైన సంఘటన విషాదాన్ని నెలకొల్పింది. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు హుటాహుటిన మంగళవారం విజయవాడ నుండి నెల్లూరుకు చేరుకున్నారు. నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి పరామర్శించారు. వారితో మంత్రి నారాయణ మాట్లాడి వివరాలు అడిగారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు మంత్రి సూచించారు. మృతి చెందిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు ఎన్టీఆర్ నగర్ లో జరిగిన రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు. లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందటం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.

ఈ ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించి ధైర్యం చెప్పానన్నారు. ప్రమాదంలో సిరీ గార్డెన్‌కి చెందిన తండ్రి కొడుకులు ఖాజీ నజాం మొహిద్దీన్ షేక్, ముజాహిద్దీన్ ఆలీ షేక్‌లతో పాటు సురేష్ అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలిపారు. ముజాహిద్దీన్ ఆలీ షేక్ నెల్లూరు కార్పొరేషన్‌లో శానిటరీ సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. అలాగే రోడ్డుపక్కన మొక్కజొన్న కంకులు అమ్ముకునే ఎన్టీఆర్ నగర వాసి మల్లిక, స్టోన్ హౌస్ పేటకు చెందిన కొబ్బరి బొండాల వ్యాపారి కొండయ్య , కంకులు కొనేందుకు వెళ్లిన ఇందుకూరుపేట వాసి విధ్యుత్ లైన్ మాన్ ఈదూరు అనీల్‌లు తీవ్రంగా గాయపడ్డారని వారిని పరామర్శించినట్లు తెలియజేశారు. ముగ్గురికి మెరుగైన వైద్యం అందజేస్తున్నామన్నారు. క్షతగాత్రుల కుటుంబానికి భరోసాగా ఉంటామని తెలియజేశారు. ఆ దిశగా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఆదేశాలు జారీ చేశారు.

## గోళ్లవారిపల్లె బాధిత కుటుంబానికి అండగా ఎంపీ విపిఆర్

**- రూ. 5 లక్షల చెక్కు అందజేసిన విపిఆర్ సిబ్బంది - కర్నూలు బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఉంటానని నాడు హామీ ఇచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి - ఇచ్చిన మాట మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా**

**వింజమూరు, (రాజధాని వార్తలు):** కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన వింజమూరు మండలం గోళ్లవారిపల్లెకు చెందిన గోళ్ల రమేష్ కుటుంబ సభ్యులకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక భరోసా అందించారు. బాధిత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేశారు. ఈ మేరకు విపిఆర్ సిబ్బంది శంకర్, రమేష్ తదితరులు రమేష్ కుటుంబాన్ని కలిసి చెక్కును అందించారు.

ఇటీవల ప్రమాదంలో చనిపోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించే సమయంలో తన తరపున 5 లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు మంగళవా రం మృతుడు రమేష్ తండ్రి మాలకొండయ్య, తల్లి సుశీలకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి మనో ధైర్యం అందించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటారని వారు తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా తప్పకుండా సహాయం చేసేందుకు ముందుంటామని వెల్లడించారు. బాధిత కుటుంబ సభ్యులు కొండా మహేశ్వరరావు మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు తమ కుటుంబానికి అండగా నిలబడిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి మద్దతు ఎప్పుడు ఇలాగే ఉండాలని వారు కోరారు.

# సంపాదకీయం

## పాకిస్థాన్‌కు గుణపాఠం నేర్పడమెలా

సమస్త భారతీయులూ బిహార్ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించిన సమయంలో దేశ రాజధానిలోని ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు, ఫరీదాబాద్‌లో భారీ ఎత్తున మందుగుండు సామగ్రి దొరకడంతో అంతా ఉలిక్కిపడ్డారు. ఢిల్లీలో ఉన్న ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రతి ఒక్కరికీ వారి బంధువుల నుంచి ఆందోళనతో ఫోన్లు వచ్చాయి. ఒకవైపు తీవ్రమైన కాలుష్యం, మరోవైపు పరిస్థితి సురక్షితంగా లేకపోవడంతో ఢిల్లీవాసులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. దేశంలో రాజకీయ వాతావరణంపై కూడా ప్రజల అభిప్రాయం భిన్నంగా ఉన్నది. జరిగిన ఘటనకూ, బిహార్ ఎన్నికలకూ ముడివేసేవారూ ఎదురయ్యారు. 'ఈ బాంబు పేలుడు తర్వాత మంగళవారం బిహార్‌లో చివరి విడత పోలింగ్‌లో హిందూ ఓట్లు సంఘటితమైనా ఆశ్చర్య పోనక్కర్లేదు' అని సీనియర్ రాజకీయ విశ్లేషకుడు ఒకరు అన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఇది కారులో ఉన్న సీఎన్‌జీ సిలిండర్ పేలుడు మాత్రమేనని హోంమంత్రిత్వ శాఖ అధికారి ఒకరు నమ్మబలికారు. అయితే ఆ తర్వాత కొద్ది సేపట్లోనే అది ఉగ్రవాద దాడేనని ఆయన అంగీకరించారు. పహల్గామ్‌లో 26 మంది భారత పౌరులను ఉగ్రవాదులు విచక్షణా రహితంగా హతమార్చి, ఏడునెలలు కూడా పూర్తిగా గడవక ముందే దేశ రాజధాని నడిబొడ్డున ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు జరిగి అనేకమంది మరణించడం దేశ సార్వభౌమత్వాన్ని మరోసారి సవాలు చేసినట్లయింది. సౌత్ బ్లాక్‌లోని ప్రధానమంత్రి కార్యాలయమూ, లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని ఆయన నివాసమూ ఎర్రకోటకు సమీపంలోనే ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశ స్వావలంబన, వ్యూహాత్మక స్వతంత్రతను నిరూపించుకున్నామని, దేశంలోనే తయారు చేసిన ఆయుధాలతో ఉగ్రవాద నెట్‌వర్క్‌లను, పాక్‌లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశామని మోదీ గత ఆగస్టు 15న ఎర్రకోటపై నుంచి ప్రకటించారు. శ్రీకృష్ణుడి సుదర్శన చక్రం మిషన్‌ను ప్రారంభిస్తున్నామని దాని ద్వారా శత్రువు చొరబాట్లను తిప్పికొట్టి అతి వేగంగా ఎదురుదాడులు చేసేందుకు సిద్ధంగా ఉంటామని కూడా ఆయన తన ఎర్రకోట ప్రసంగంలో తెలిపారు. విషాదకరమైన విషయం ఏమంటే పహల్గామ్ హత్యాకాండ లేవనెత్తిన అనేక ప్రశ్నలకు జవాబులు రాకముందే ఎర్రకోట సంఘటన సంభవించింది. పహల్గామ్ సంఘటన జమ్మూ-కశ్మీర్‌లో జరిగితే ఢిల్లీలో చోటుచేసుకున్న వైపరీత్యం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం 7 గంటలకు జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ పొలిమేరల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకున్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని, ఈ సారి జమ్మూ%-%కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు చెబుతున్నాయి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్. ఆ సంస్థ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద దౌష్ట్యాలకు పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, అవి దేశ రాజధాని దాకా వ్యాపించాయని, ఉగ్రవాదులు పేలుడు సామగ్రి కూడా భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభమయ్యాయి. మంగళవారం మెట్రోలో ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వెళ్లే మెట్రో రైలు చాలా ఖాళీగా కనపడింది. మెట్రోలో ప్రయాణీకులు భయంభయంగా కనపడ్డారు. ఎర్రకోట వద్ద మెట్రోను ఆపనే లేదు. ఈ నేపథ్యంలో ఇంకా ఎక్కడెక్కడ దేశంలో ఉగ్రవాద శిబిరాలున్నాయి? ఎంత పేలుడు సామగ్రి వారి వద్ద ఉన్నది? ఇంకా ఎన్ని ఘటనలు జరిగే అవకాశాలున్నాయి? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ప్రశ్నలకు సమాధానం ఎవరు చెప్పగలరు? మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి కానీ అవేవీ సరిపోవడం లేదు. 'మేము ఈ సంఘటన లోతు దాకా వెళతాం. ఎవర్నీ వదిలిపెట్టం..' అని ప్రధానమంత్రి భూటాన్‌లో ప్రకటించారు. హోం మంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే విధంగా ప్రకటనలు చేశారు. పహల్గామ్ సంఘటన సమయంలో సౌదీ అరేబియాలో ఉన్న మోదీ తన పర్యటనను వెన్వెంటనే రద్దు చేసుకుని పాకిస్థాన్ గగన తలం నుంచి కాకుండా వేరే మార్గంలో ఇండియాకు తిరిగి వచ్చారు. ఆ తర్వాత బిహార్‌లోని మధుబనికి వెళ్లి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఉగ్రవాదులు భూమిపై ఎక్కడ దాక్కున్నా భారత్ గుర్తించి, వెంటాడి హతమారుస్తుందని ప్రకటించారు.

# ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**- వర్చువల్ విధానంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన - పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం రాయితీలతో సహకరిస్తోంది - మహిళలు, నిరుద్యోగులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**




**అమలాపురం, (రాజధాని వార్తలు):** పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. పరిశ్రమల స్థాపనతో మహిళలు నిరుద్యోగ యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆయన కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ విధానంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, ఎం ఎస్ ఎంఈ పార్కులు సమర్థవంతమైన నిర్మాణం, తక్కువ పెట్టుబడితో వేగవంతమైన ఏర్పాట్లను కలిపి, ఉత్పత్తి పెంచేందుకు, ఖర్చు తగ్గించేందుకు, వ్యాపార విస్తరణకు ఆసక్తికరమైన వేదికలను అందిస్తాయని స్థానిక శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. స్థానికంగా కొబ్బరి విలువ ఆధారిత క్వాయర్ పరిశ్రమలకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లు సూక్ష్మ, చిన్న, మరియు మధ్యతరగతి కుటుంబాల వారికి ఈ పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా అనేక ప్రయోజనాలు కల్పిస్తాయన్నారు. బహుళ అంతస్తుల పరిశ్రమ భవనాలు, ఉత్పత్తి, అసెంబ్లీ, నిల్వ కోసం ఉపయోగపడే చిన్న యూనిట్లుగా విభజించబడి ఉంటాయన్నారు. ఏపీఐ ఐసీ జిల్లా పరిశ్రమల కేంద్రం సమన్వయంతో పూర్తి వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. ఎంఎస్ ఎంఈలు మరియు స్టార్టప్‌లు తక్కువ పెట్టుబడి పెట్టి పరిశ్రమలు ప్రారంభించడానికి ఉపయోగపడతాయన్నారు. విధి విధానాలకు అనుగుణంగా సదుపాయాలు కలిగి ఉంటాయన్నారు ఈ కాంప్లెక్స్ కారణంగా ఎమ్మెస్‌ఎంఇకు తక్కువ స్థలంలో అధిక సామర్థ్యం, వేగవంతమైన స్థాపన జరుగుతుందన్నారు. ఎమ్మెస్ ఎంఈ పార్కులలో మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రోత్సాహకాలు నేరుగా అందుకునే అవకాశం ఉంటుందన్నారు. వేగవంతమైన అనుమతులు లభిస్తాయన్నారు. రోడ్డు మార్గాలు తదితర వసతులను కల్పిస్తాయన్నారు. క్లస్టర్ డెవలప్మెంట్ ద్వారా సహకారం, విస్తరణ, మార్కెట్ యాక్సెస్ మెరుగుపడుతుందన్నారు. అధునాతన లాజిస్టిక్స్ మరియు గిడ్డంగి సదుపాయా లతో సరఫరా శ్రేణి సమర్థత పెరుగుతుందన్నారు. పరిశ్రమలు స్థాపనకు అవసరమైన అన్ని సౌలభ్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. సుమారు 6. 83 ఎకరాలు స్థలాన్ని సేకరించడం జరిగిందన్నారు. క్వాయర్ యూనిట్లు స్థాపనకు ముందుకు వస్తే నాబార్డు, స్థానిక బ్యాంకులు, ప్రభుత్వాలు రాయితీలతో ప్రోత్సహిస్తాయన్నారు. ఆ దిశగా జిల్లాలోని మహిళలు నిరుద్యోగ యువత ముందుకు వచ్చి తమ కాళ్ళ మీద తాము నిలబడి సుస్థిర జీవనోపాదీని పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్డిఓ కే మాధవి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే సంకల్పానికి ఇవి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐ సీసీ డి జెడ్ ఎం పద్మజ, జిఎండిఐసి అరుణ, ఏపిడి రాంబాబు, డీసీఎంఎస్ చైర్మన్ డి చంద్రమౌళి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోండి

**- కేంద్ర బృందం సభ్యులను కోరిన వైఎస్ఆర్సిపి మాజీ ఎంపీ అనురాధ, జిన్నూరు బాబి**


**అమలాపురం, (రాజధాని వార్తలు):** మొంథా తుఫాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ ఎంపీ చింత అనురాధ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం అధ్య క్షులు జున్నూరి బాబి పంట నష్టం అంచనా రూపొందించేందుకు కోనసీమ జిల్లాకు వచ్చిన కేంద్ర బృందం సభ్యులను కోరారు. కేంద్ర బృందం సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు మొంథా తుఫాన్ కారణంగా డా. బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైతులను ఆదుకోవడంలో అలసత్వం వహిస్తోందని కమిటీకి తెలిపారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, అవసరమైన సాయాన్ని అందించాలని బృందాన్ని కోరారు. తుఫాను కారణంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైతులకు మాత్రమే తీవ్ర నష్టం జరిగిందని బృందం సభ్యులకి వివరించారు.ప్రభుత్వము నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో అలసత్వం వహిస్తోందని కేంద్ర బృందం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అన్ని రకాల పంటలతో కలిపి 1,67,406.22 ఎకరాలలో 62,688 మంది రైతులు మరియు కౌలు రైతులు సాగు చేయటం జరిగిందన్నారు. తుఫాన్ కారణముగా 72967.14 ఎకరములలో పంట పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని బృందానికి వివరించారు. తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణం ఇన్పుట్ సబ్సిడీని అందించి దాళ్వా పంట సాగుకు చేయూత అందించాలని కోరారు. పంట కోతకు వచ్చే సమయములో తుఫాన్ దెబ్బతో



వరి పంట పూర్తిగా నీట మునిగి నష్టం వాటిలిందని రంగు మారిన తేమశాతం ఎక్కువుగా ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.గత ప్రభుత్వములో రైతులకు చెందిన ప్రతీ ఎకరాకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియమ్ కట్టిందని, దానివల్ల ఏ విధమైన నష్టం రైతుకు వాటిల్లినా ఇన్సూరెన్స్ క్లెయిమ్ జరిగి రైతులకు మేలు జరిగేదని ప్రస్తుత ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయక పోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. గోదావరి డెల్టాలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని డ్రైన్లు పూడుకుపోయి పూడుకుపోయి ముంపు నీరు దిగక పంట పూర్తిగా దెబ్బతింటుందని వివరించారు. గోదావరి డెల్టా ఇరిగేషన్, డ్రైన్ వ్యవస్థను ఆధునీకరించి అంబేద్కర్ కోన సీమ జిల్లా రైతులను ఆదుకోవాలని కేంద్ర బృందాన్ని కోరారు. జున్నూరి వెంకటేశ్వరరావు, కర్రీ నాగిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కేంద్ర బృందాన్ని కలిసిన వారిలో ఉన్నారు.

# వేడుకగా తెదేపా కమిటీల ప్రమాణం





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం ఒక వేడుకగా జరిగింది. సామర్లకోటలోని సూర్య ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ నూతన పట్టణ కమిటీ, మండల కమిటీలు, క్లస్టర్స్, వార్డు కమిటీ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదుగా జరిగింది. తొలుత తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించి దుస్సాలువాలతో, పూలమాలలతో నూతన కమిటీని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా తెలుగుదేశం పనిచేస్తుందని, ఎవరైతే ప్రజల్లో ఉంటారో వాళ్ళకే పదవులు దక్కుతాయన్నారు. ప్రతి కార్యకర్త నిత్యం ప్రజల్లో ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నూతన పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ మాట్లాడుతూ బిసిలకు అండగా ఉన్న పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీయే అన్నారు. తాను పార్టీలో ఉండి చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్యే చినరాజప్ప పట్టణ అధ్యక్షునిగా పదవిని అందించడంతో పాటు గౌడా కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి తనకు అందించడం గర్వకారణమన్నారు. తనకు లభించిన ఈ పదవులకు న్యాయం చేస్తూ రానున్న రోజుల్లో సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే చినరాజప్ప ప్రోత్సాహంతో మరిన్ని మంచి పదవులు పొందగలనని, దానికి గానూ ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రాజా సూరిబాబురాజు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ పట్టణ తెలుగుదేశం నాయకులు అడబాల కుమార స్వామి, కంటే జగదీశ్, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, అందుగుల జార్జి చక్రవర్తి, పైణ్ణి శ్రీనివా సరావు, తోటకూర శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనుబాబు, నిమ్మకాయల కిరణ్, తాతపూడి అరుణ్ వంశీ, గుమ్మళ్ళ రామకృష్ణ, గోల్తి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అందుగుల రత్నకుమారి, రామాలక్ష్మి, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి కల్పనకు ముందుకు రావాలి

**- యువత, పరిశ్రమల సమావేశంలో డిసిసిబి చైర్మన్ బాబు**



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో పెట్టుబడిదారులు ముందుకు వచ్చి నిరుద్యోగులకు ఉపాధి కలిపించాలని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దాపురం – రాజమండ్రి రోడ్డులో ఉన్న ఎం.ఎస్. ఎం.వి పార్క్ వద్ద యువత, పెట్టుబడిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు లైవ్ కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి ఒక్కరికి దిశ నిర్దేశం ఇవ్వడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని, తద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పన సులభతరం అవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించి, ఎక్కడ నిరుద్యోగులు లేకుండా ఉండడమే లక్ష్యంగా పెట్టుకుని ఇలాంటి ఎం.ఎస్.ఎం పార్క్‌లు ప్రారంభం చేయడం జరిగిందన్నారు. కాబట్టి పారిశ్రామిక వేత్తలు ఎక్కడికక్కడ ముందుకు వచ్చి స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశలు కల్పించే విషయంలో పూర్తి సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పలు పరిశ్రమల యాజమానులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో మౌలానా ఆజాద్ కీలక పాత్ర : రిజిస్ట్రార్ డా. కె. సునీత





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జరుపుకునే జాతీయ విద్యా దినోత్సవం నాడు, రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. దేశ విద్యా వ్యవస్థకు ఆజాద్ అందించిన సేవలను ఆమె ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత మాట్లాడుతూ "మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర యోధుడు, విశిష్ట విద్యావేత్త మరియు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడు. ఆయన దేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేశారు. భారత తొలి విద్యామంత్రిగా ఉన్న సమయంలో ఐఐటీలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వంటి సంస్థలను స్థాపించడం ద్వారా భారత విద్యారంగానికి అమూల్యమైన సేవలు అందించారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, ఆచార్య టి వీరారెడ్డి, యన్ ఈ పి కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ మధుమతి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయ్ శంకర్, పి ఆర్ ఓ డాక్టర్ కోట నీలంమణికంఠ డాక్టర్ సిహెచ్ కిరణ్మయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఆర్ వి ఎస్ ఎస్ నాగభూషణరావు, డాక్టర్ సుచరిత పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఆల్తూరుపాడు దారి సమస్యకు పరిష్కారం కలెక్టర్ పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు పూర్తి



**ఆల్తూరుపాడు, (రాజధాని వార్తలు):** గ్రామస్తులను వేధిస్తున్న రహదారి సమస్యకు పరిష్కారం దొరికింది. ఆల్తూరుపాడు గ్రామంలో పంట పొలాలకు వెళ్లే దారి సమస్యను దీర్ఘకాలంగా పరిష్కారంతో నోచుకోక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతూ వచ్చారు. అయితే ఈ విషయమై రైతులు పీజీఆర్ ఎస్ (ప్రజా విజ్ఞప్తుల దినం)లో జిల్లా కలెక్టర్‌కి అర్జీ ఇవ్వడంతో మంగళవారం తహసీల్దార్ ఎం శ్రీనివాసులు రెవిన్యూ సిబ్బంది ని వెంటబెట్టుకొని వెళ్లి దారి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా పరిష్కారంకు నోచుకోని దారి సమస్సను తహసీల్దార్ చాకచక్యంగా రైతులను సమన్వయపరిచి రైతులకు నచ్చజెప్పి సమస్యను పరిష్కరించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మీడియాతో మాట్లాడుతూ ఎన్నో రోజులుగా పంట పొలాల్లోకి వెళ్లాలంటే దారి సమస్య తమను తీవ్రంగా ఇబ్బంది పెడుతూ వచ్చిందని చివరకు మా వినతిని తహసీల్దార్ శ్రీనివాసులు స్పందించి సునాయాసంగా పరిష్కరించారని పేర్కొన్నారు. స్థానికుల అభ్యర్థనను తహసీల్దార్ పరిగణనలోకి తీసుకుని సమస్య పరిష్కారించడం పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# శర్వానంద్ బైకర్.. ప్రెట్టీ బేబీ శాంపిల్..!



ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ లీడ్ రోల్‌లో అభిలాష్ రెడ్డి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా బైకర్. ఇండియాలోనే మొదటి బైక్ రేసర్ నేపథ్యంతో వస్తున్న సినిమాగా ఈ బైకర్ స్పెషల్ క్రేజ్ తెచ్చుకుంది. ఈ సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుంది. యువి క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ, ప్రమోద్ ఈ మూవీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి రీసెంట్‌గా ఒక టీజర్ రాగా సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ అయ్యింది. ఇక జిబ్రాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలోని ఫస్ట్ సాంగ్ ప్రెట్టీ బేబీ సాంగ్ ప్రోమో వచ్చింది. బైకర్ సినిమా నుంచి ఇదొక క్రేజీ సాంగ్‌గా రాబోతుంది. ప్రెట్టీ బేబీ అంటూ హీరోయిన్‌ని పొగుడుతూ హీరో పాడే పాటలా దానికి తగిన ట్టుగానే అదిరిపోయే స్టెప్పులు ఉండేలా ఉన్నాయి. ముఖ్యంగా ప్రెట్టీ బేబీ ప్రోమోలో యమహా బైక్ మీద స్టెప్పు ఇంప్రెస్ చేసింది. శర్వానంద్, మాళవిక నాయర్ జోడీ ఆకట్టుకుంది. బైకర్ సినిమా మీద శర్వానంద్ చాలా కాన్ ఫిడెంట్‌గా ఉన్నాడు. సినిమాకు జిబ్రాన్ మ్యూజిక్ యాడెడ్ అడ్వాంటేజ్ అవుతుంది. అభిలాష్ ఈ సినిమాతో తెలుగు ఆడియన్స్‌కి ఎఫ్1 రేసర్ స్థాయిలో బైక్ రేస్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలని చూస్తున్నారు. ఐతే ఈ జోనర్ సినిమాలు పెద్దగా రాలేదు. అందుకే శర్వానంద్ ఈ సినిమా కోసం చాలా కష్టపడుతున్నాడు. అంతేకాదు సినిమా కోసం రియల్ స్టంట్స్ కూడా చేశాడని చెబుతున్నారు. డిసెంబర్ 6న రిలీజ్ లాక్ చేసిన బైకర్ నుంచి ఫస్ట్ సాంగ్‌గా ప్రెట్టీ బేబీ ప్రోమో వచ్చింది. ఇక ఫుల్ సాంగ్ ని గురువారం రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. యువి క్రియేషన్స్ బ్యానర్ ఈ సినిమా మీద భారీ బడ్జెట్ పెడుతున్నట్టు తెలుస్తుంది. సినిమా రషెస్ చూసే ఆడియన్స్‌కి తప్పకుండా ఒక మంచి సూపర్ థ్రిల్ అందిస్తుందని చిత్ర యూనిట్ భావిస్తున్నారు. శర్వానంద్‌కి అర్జెంట్‌గా ఒక హిట్ కావాలి అందుకే బైకర్ కోసం చాలా కష్టపడుతున్నాడు. ఈ సినిమాలో తన లుక్, స్టైల్ అన్నీ కూడా అదిరిపోతాయని అంటున్నారు.

ఈ సినిమా కోసమే సిక్స్ ప్యాక్ కూడా చేశాడు శర్వానంద్. ఈమధ్య వరుస సినిమాలు ఫెయిల్యూర్ అవ్వడంతో శర్వానంద్ ఎలాగైనా సరే బైకర్‌తో హిట్ కొట్టాలని ఫిక్స్ అయ్యాడు. శర్వానంద్ బైకర్ ప్రెట్టీ బేబీ సాంగ్ ప్రోమో అయితే ఇంప్రెస్ చేసింది. ఫుల్ సాంగ్ ఎలా ఉండబోతుందో చూడాలి. శర్వానంద్, మాళవిక ఈ సాంగ్‌లో మాస్ స్టెప్పులతో అలరించేలా ఉన్నారు.

# అందుకే వరుస సినిమాలు చేయలేదు



సినిమా ఇండస్ట్రీలో వరుస అవకాశాలు రావడం అనేది అంత సులభం కాదు.. కొంతమందికి అదృష్టం వరించి వరుస అవకాశాలు వస్తే.. మరికొంతమంది ఎంత ప్రయత్నం చేసినా అవకాశాలు రాక ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇంకొంతమంది కమర్షియల్ సినిమాలలో నటించడం ఇష్టం లేక కథకు ప్రాధాన్యతనిస్తూ.. సెలెక్టెడ్‌గా పాత్రలు ఎంచుకుంటూ అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తూ ఉంటారు. అయితే ఈ విషయాలు తెలియక సినీ ప్రేక్షకులు మాత్రం ఎందుకో వారికి అవకాశాలు రావడం లేదు అంటూ చెవులు కొరుక్కుంటున్న విషయం తెలిసిందే. అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్.. ఇన్ని రోజులు సరైన సక్సెస్ కోసం ఎదురుచూసిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ దుర్గా పాత్రలో అద్భుతంగా నటించి ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన తర్వాత టాక్సిక్ రిలేషన్స్ ఉన్న ఈ జనరేషన్లో ఇలాంటి ఒక ఫ్రెండ్ ఖచ్చితంగా ఉండాలి అని అటు అభిమానులు కూడా కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. అంతలా ప్రతి ఒక్కరికి ఈ పాత్ర కనెక్ట్ అయిపోయింది. ఈ పాత్రతో అందరిని ఆకట్టుకుంది అను ఇమ్మానుయేల్. ఇదిలా ఉండగా ది గర్ల్ ఫ్రెండ్ సినిమా కోసం హైదరాబాద్ వచ్చిన ఈమె ఇంటర్వ్యూలో పాల్గొని.. ఇన్ని రోజులు ఎందుకు సినిమాలకు దూరంగా ఉంది అనే విషయంపై ప్రస్తావిస్తూ.. "ఈ సినిమా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక, దీక్షిత్ జంటగా నటించారు. స్త్రీ దృక్కోణం నుండి ఈ కథ వెలువడింది. అమ్మాయిల గురించి మంచిగా చెప్పే సినిమా ఇది. దీనిని వాస్తవంగా వినిపించేలా నేనే డబ్బింగ్ కూడా చెప్పాను. ముఖ్యంగా థియేటర్లలో ఈ సినిమా చూస్తున్నప్పుడు కొన్ని సన్నివేశాలకు అబ్బాయిలు కూడా చెప్పట్టు కొట్టడం గమనించిన నాకు ఇది చాలా బాగా కనెక్ట్ అయ్యింది. నా గత చిత్రాల విషయానికి వస్తే.. నేను గడిచిన నా సినిమాల పట్ల ఇప్పటికీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాను. ఒక నటిగా ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా ఒక సంతృప్తి అనేది ఉండాలి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, నాగచైతన్య, అల్లు అర్జున్, కార్తి, నాని, శివ కార్తికేయన్‌లాంటి పెద్ద స్టార్స్‌తో నటించాను. కానీ నా కెరియర్లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదని ఇప్పుడు అనిపిస్తోంది. ఎందుకంటే కమర్షియల్ చిత్రాలలో నటించడం వల్ల నటిగా నాకు ఎటువంటి సంతృప్తి లభించ లేదు. నాలుగు డాన్స్ స్టెప్పులు వేయించి.. కొన్ని డైలాగులు చెప్పిస్తారు అంతే. ఇక అందుకే ఇకపై కమర్షియల్ సినిమాలు చేయకూడదని నిర్ణయించుకున్నాను. ఇప్పుడు కొన్ని కథలు వింటున్నాను. అందులో ఒకటి ఫైనలైజ్ అయింది. త్వరలోనే ఆ విషయాలను ఆ నిర్మాణ సంస్థ మీకు వెల్లడిస్తుంది అంటూ అను చెప్పుకొచ్చింది.

ప్రస్తుతం అనూ ఇమ్మాన్యుయేల్ చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నేటిజన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అను చెప్పింది బట్టి చూస్తే నిజంగానే ఈమెకు కమర్షియల్ చిత్రాలలో నటించడం ఇష్టం లేదా? లేక కమర్షియల్ చిత్రాలలో అవకాశాలు రావడం లేదా? అంటూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు


# రాజా చెయ్యి వేస్తే.. రెబల్ స్టార్ ఇంత లక్కీనా..?



రెబల్ స్టార్ ప్రభాస్ మంచి మనసు అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా స్టార్‌గా ఆయనకు ఉన్న క్రేజ్‌కి ఆయన సింప్లిసిటీకి అసలు మ్యాచ్ అవ్వదు. అంతేకాదు అంత స్టార్ డం ఉన్న ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. ఆఫ్ స్క్రీన్ కూల్ అండ్ కాంగా ఉండే ప్రభాస్ తెర మీద విజృంభిస్తే చాలు బాక్సాఫీస్ షేక్ అవ్వాల్సిందే. ఐతే ప్రభాస్ కేవలం తన సినిమాలకే కాదు వేరే సినిమాలకు కూడా ప్లస్ అవుతుంటాడు. అదెలా అంటే ప్రభాస్ ఏదైనా సినిమా టీజర్, ట్రైలర్ ఏది రిలీజ్ చేసినా సరే ఆ సినిమా సూపర్ సక్సెస్ అవుతుంది. అంతకుముందు జాతిరత్నాలు సినిమా ట్రైలర్ రిలీజ్ చేసిన ప్రభాస్ రీసెంట్‌గా కాంతారా చాప్టర్ 1 ట్రైలర్ రిలీజ్ చేశారు. కాంతారా చాప్టర్ 1 ఎంతటి సంచలన విజయం అందుకుందో తెలిసిందే. ప్రభాస్ టీజర్, ట్రైలర్ రిలీజ్ చేయడమే కాదు వాయిస్ ఓవర్ ఇచ్చిన తేజా సజ్జా మిరాయ్ కూడా సూపర్ హిట్ అయ్యింది. రీసెంట్‌గా ఆది సాయి కుమార్ శంభాల సినిమా ట్రైలర్ కూడా పాన్ ఇండియా స్టార్ రెబల్ స్టార్ ప్రభాస్ రిలీజ్ చేశారు. ఇక లేటెస్ట్‌గా దుల్కర్ సల్మాన్ కాంత సినిమా ట్రైలర్ కూడా రెబల్ స్టార్ చేతుల మీదగా రిలీజైంది. ప్రభాస్ సెంటిమెంట్ సినిమాలకు చాలా ప్లస్ అవుతుంది. అసలే సినిమా వాళ్లకి సెంటిమెంట్స్ ఎక్కువ. ఇలా ప్రభాస్ తో ట్రైలర్ రిలీజ్ చేస్తే సినిమా హిట్ అని తెలిస్తే చాలు ప్రభాస్ ని ట్రైలర్ రిలీజ్ కోసం రిక్వెస్ట్ చేయడం ఎక్కువ అవుతుంది. రెబల్ స్టార్ ప్రభాస్ ఇలా కూడా ఇండస్ట్రీకి సపోర్ట్‌గా నిలుస్తున్నాడు. ప్రభాస్ రాజు చేయి పడితే సినిమా సూపర్ హిట్టే అనే టాక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో నడుస్తుంది. ప్రభాస్ తోనే ఎందుకు రిలీజ్ చేయించడం అంటే.. రెబల్ స్టార్‌కి ఉన్న నేషనల్ లెవెల్ ఫ్యాన్ ఫాలోయింగ్‌లో భాగంగా ప్రభాస్ ట్రైలర్ రిలీజ్ చేస్తే అది కచ్చితంగా మంచి రీచ్ ఉంటుంది. ఇక కాస్త కూస్తో కంటెంట్ బాగుంది అంటే మంచి ఓపెనింగ్స్ వచ్చే ఛాన్స్ ఉంది. ఆల్రెడీ ప్రభాస్ హ్యాండ్ పాజిటివ్ వైబ్ తీసుకు రావడమే కాదు సూపర్ హిట్ సెంటిమెంట్‌గా మారింది. ఆది సాయి కుమార్ శంభాల సినిమా డిసెంబర్ 25న రిలీజ్ అవుతుంది.

ఐతే దుల్కర్ సల్మాన్ కాంత మాత్రం మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. కాంత ట్రైలర్ చూస్తే దుల్కర్ మరోసారి తన టాలెంట్ చూపించాడని అనిపిస్తుంది. కాంతాలో రానా కూడా అదిరిపోయే రోల్‌లో కనిపిస్తున్నాడు. భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ప్రభాస్ సెంటిమెంట్‌ని కొనసాగించేలా చేస్తుందా లేదా అన్నది చూడాలి. రెబల్ ఫ్యాన్స్ మాత్రం ఇలా ప్రభాస్ ప్రమోట్ చేసిన సినిమాలు సూపర్ సక్సెస్ అవ్వడంతో వాళ్లు కూడా సూపర్ హ్యాపీగా ఉన్నారు. రెబల్ స్టార్ చేయి పడింది అంటే ఆ సినిమా రిజల్ట్ హిట్టే అనే టాక్ ప్రస్తుతం టాలీవుడ్‌లో నడుస్తుంది. అదే మ్యాజిక్ నెక్స్ట్ రాబోయే సినిమాలకు కూడా వర్క్ అవుట్ అవుతుందా లేదా అన్నది చూడాలి. ప్రభాస్ రిలీజ్ చేశాడని కాదు కానీ ఆ సినిమాల్లో విషయం ఉండటం వల్లే సక్సెస్ అవుతాయి. కానీ ప్రభాస్ చేత ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయడం వల్ల ఎక్కువమందికి రీచ్ అవుతుంది.

# మీనాక్షి నిర్ణయం కరక్టేనా?



సీనియర్ హీరోలకు హీరోయిన్ల ఎంపికన్నది డైరెక్టర్లకు ఎంత సమస్యగా మారిందో చెప్పాల్సిన పనిలేదు. చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణలాంటి స్టార్ల వయసులు 60లు దాటడంతో హీరోల ఎంపిక తలకు మించిన భారంగా మారింది. తప్పని పరిస్థితుల్లో పదే పదే పని చేసిన భామల్నే ఎంపిక చేయాల్సి వస్తోంది. కొత్త భామలు ట్రై చేద్దామంటే వయసు పరంగా సెట్ కారు అన్న కారణంతో డేర్ మేకర్స్ చేయలేక పోతున్నారు. సీనియర్లతో నటించడానికి వయసులో ఉన్న భామలు కూడా తొందరగా ముందుకు రావడం లేదు. నటించడానికి ఆసక్తి ఉన్న భామలకేమో అవకాశాలివ్వడానికి మేకర్స్ ముందుకు రారు. అయితే తాజాగా మీనాక్షి చౌదరి మాత్రం సీనియర్లలో నటించడానికి తనకెలాంటి అభ్యంతరం లేదంటూ ముందుకొచ్చింది. అలా నటించడాన్ని తాను ఓ కొత్త జోనర్ గానే భావిస్తానంది. ఓ రకంగా మేకర్స్ కు ఇది కాస్త ఊరటనిచ్చే విషయమే. 30 ఏళ్ల నాయికలెవరు? సీనియర్లతో అంటే ముందుకురారు. కానీ మీనాక్షి లాంటి ఫేమస్ అయిన నటి వచ్చిందంటే హర్షించదగ్గ విషయమే. ఆమె ఎలాంటి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకుంది అన్నది పక్కన బెడితే నటిగా మాత్రం పెద్దగా నిబంధనలు పెట్టుకోకుండానే పనిచేస్తుందని చెప్పొచ్చు. 'లక్కీ భాస్కర్' చిత్రంలో అమ్మడు పిల్లల తల్లిగానూ నటించిన సంగతి తెలిసిందే. అలాగే సంక్రాంతి వస్తున్నాం సినిమాలో వెంకీ గాళ్ ఫ్రెండ్ పాత్ర లోనూ అలరించింది. ఇలా మీనాక్షి వచ్చిన అవకాశాలు వదులుకోకుండా సద్వినియోగం చేసుకుంది. యంగ్ హీరోలే కావాలంటూ కూర్చోలేదు. మంచి అవకాశం...గొప్ప పాత్ర అనుకున్న ప్రతీ సినిమా చేసింది. మరి మీనాక్షి నిర్ణయాన్ని గౌరవించి ఎంత మంది సీనియర్ హీరోలతో అవకాశం కల్పిస్తారో చూడాలి. మీనాక్షి లాగే శ్రీలీల కూడా సీనియర్లకు సై అనేసింది. ఇప్పటికే రెండు సార్లు రవితేజకు జోడీగా నటించింది. ధమాకాలో ఓసారి..తాజాగా రిలీజ్ అయిన మాస్ జాతరతో రెండవ సారి రాజాతో షురూ చేసింది. తొలుత రవితేజకు కుమార్తెలా ఉందని..ఆయనకు జోడీగా ఏంటని విమర్శలొచ్చినప్పటికీ మాస్ జాతర రిలీజ్ సమయానికి మాత్రం ఆ విమర్శలన్నీ తొలగిపోయాయి. శ్రీలీల మాస్ అప్పియరెన్స్‌తో మాస్ స్టార్‌కి సరితూగిందనే ప్రశంస అందుకుంది. శ్రీలీల వయసు మీనాక్షి కంటే నాలుగేళ్లు తక్కువే. ప్రస్తుతం అమ్మడికి 24 ఏళ్లే. అయినా ఎక్కడా తగ్గేదేలే అంటోంది. అవకాశం వస్తే మరింత మంది సీనియర్ హీరోలకు జోడీగా నటించడానికి శ్రీలీల సిద్ధమే. అలా మీనాక్షి, శ్రీలీల సీనియర్లకు ఓ ఆప్షన్‌గా చూడొచ్చు.

# మైనారిటీ డే లో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు




**భద్రాచలం, (రాజధాని వార్తలు):** మైనార్టీ డే సందర్భంగా భద్రాచలం మైనార్టీ పాఠశాలలో నిర్వహించిన మైనారిటీ డే వేడుకలలో పాల్గొన్న భద్రాచలం ఎంఎల్ఏ, డాక్టర్ తెల్ల వెంకటరావు,భారత మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి అలాగే, మైనారిటీ డే మరియు జాతీయ విద్యా దినోత్సవం వేడుకలలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం. వెంకటరావు పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మైనారిటీల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తున్నారని తెలిపారు, అదేవిధంగా భద్రాచలంలో మైనార్టీల కోసం షాదీ ఖానా నిర్మాణానికి కృషి చేస్తానని మరియు అతి త్వరలో దుమ్ముగూడెం మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపనకు ముఖ్యమంత్రి వస్తారని పేర్కొనడం జరిగింది, అదేవిధంగా విద్యార్థులు, బాగా చదువుకోవాలని, పరిశుభ్రతను పాటిస్తూ , ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత చదువులను చదివి, మన ప్రాంతానికి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరడం జరిగింది తదనంతరం, ఇటీవల నిర్వహించిన ఎస్ఏ-1 పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, అభినందించి, బహుమతులు అందజేయడం జరిగింది, అదేవిధంగా పాఠశాల మరియు కళాశాలలో బెస్ట్ టీచర్స్ గా సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులు, ఎనుముల.రామకృష్ణ, జబీన్ మేడమ్, మరియు లెక్చరర్ సిద్దెల రవిలను, అభినందించి, వారికి కూడా బహుమతులు ఇవ్వడం జరిగింది. మరియు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ రాజ సమ్మయ్య, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**భీమిలి, (రాజధాని వార్తలు):** భీమిలి జోన్ పరిధిలో పలు సమస్యలపై ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు మంగళవారం విశాఖపట్నం ఎంవిపి కాలనీ క్యాంప్ ఆఫీస్‌లో భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. అందులో ముఖ్యంగా తగరపువలస వ్యాపార కేంద్రంగా సుమారు 60 గ్రామాల నుండి ప్రజలకు అవసరమైన ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మించాలని, భీమిలి జోన్‌లో అధిక జనాభా కలిగిన తగరపువలసలో ప్రభుత్వపరంగా కళ్యాణ మండపం లేదని ప్రైవేట్ కల్యాణ మండపలు వలన దళితులు, నిరుపేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో కొండ పేటలో 35 లక్షలతో అంబేద్కర్ కళ్యాణ్ మండపం కడతామని హామీ ఇచ్చిన వై వి సుబ్బారెడ్డి హామీ నిలబెట్టుకోలేదని, కొండపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో కళ్యాణ మండపాన్ని నిర్మించాలని, అదేవిధంగా భీమునిపట్నం నుండి కుమ్మరిపాలెం మీదుగా తాళ్ల వలస హైవేకు కనెక్టివిటీ అయిన రోడ్డు పూర్తిగా గోతులమయం అయిందని త్వరితగతిన ఆ రోడ్డు పూర్తి చేయాలని వినతి పత్రంలో పేర్కొనగా శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు స్పందించి అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని భాగం గోపాల్ తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేసామన్నారు.

# విద్యార్థులకు చలికోట్లు పంపిణీ చేసిన తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం ఎస్‌సి బాలుర ఆనంద నిలయం హాస్టల్ విద్యార్థులకు భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు చలి కోట్లు, మంకీ కాప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. హాస్టల్లో సౌకర్యాలు ఒకప్పటి కంటే ఇప్పుడు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. హాస్టల్లో భోజన సదుపాయాలతో పాటు వారికి ఇచ్చే వస్తువులు కూడా నాణ్యతతో ఉన్నాయని అన్నారు. చలికాలం ప్రారంభానికి ముందే చలి కోట్లు మంకీ క్యాప్‌లు అందించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్, రెవెన్యూ డివిజనల్ అధికారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ప్రసాద్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# జాతీయస్థాయి ఖోఖో పోటీలకు గంగచోళ్ళపెంట విద్యార్థిని

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గంగచొల్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తామాడ పూర్ణిమ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ చింత సత్యనారాయణ మంగళవారం తెలిపారు.ఈనెల 8 ,9,10 తేదీల్లో విజయనగరం విజ్జి స్టేడియంలో అండర్ – 19 రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు జరిగాయి.ఈ పోటీల్లో విజయనగరం జిల్లా ద్వితీయ స్థానం సాధించడంలో తమ పాఠశాల విద్యార్థిని తామాడ పూర్ణిమ కీలక భూమిక పోషించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోపాడ బంగారురాజు తెలిపారు. ఈ డిసెంబర్లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనీ జబల్పూర్‌లో జరిగే జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తుందని పేర్కొన్నారు. ఈమెకు శిక్షణ ఇచ్చిన పిడి చింత సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు.



అలాగే పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తాలాడ నాగమణి, గ్రామ సర్పంచ్ బోని సంగమయ్య, ఎంపీటీసీ కనకల పైడన్న,గ్రామ పెద్దలు కనకల మురళి, కనకల గౌరీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# కారుణ్య అనాధాశ్రమంలో అన్నదానం - పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేసిన పూనెం కృష్ణ



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** పట్టణంలోని పురుషోత్తపట్నం శ్రీరామ్ నగర్ కాలనీలోని కారుణ్య అనాథాశ్రమంలో ఆదివాసి నాయకులు పూనెం కృష్ణ మనుమరాలు వేదాన్షి 3వ పుట్టిన రోజు సందర్భంగా అనాథ పిల్లలకు దుప్పట్లు చేశారు. అనంతరం పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పూనెం కృష్ణ మాట్లాడుతూ... పిల్లలు భగవంతుని స్వరూపం అని అన్నారు. పిల్లల మధ్య తన మనవరాలు జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు ఆదివాసి సమితి నాయకులు, అడ్వకేట్ పాయం రవి వర్మ, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ కొప్పుల మురళి, కిరణ్ ఫ్లెక్స్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్, అడ్వకేట్ విజ్జిగిరి రవి తేజ, సీనియర్ ఫోటో గ్రాఫర్ బాబాజీ, కారుణ్య ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ మర్రి పారమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం




**మక్కువ, (రాజధాని వార్తలు):** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మర్రిపారమ్మ అధ్యక్షతన మంగళవారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు. వ్యవసాయ అధికారి చింతల భారతి మాట్లాడుతూ ఇటీవల మండలంలో కురిసిన వర్షాల కారణంగా 68 ఎకరాలు పంట నష్టం జరిగిందంటూ 122 మంది రైతులకు నష్టపరిహారాలు నమోదు చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభిస్తామని తెలియజేశారు. విద్యాశాఖ అధికారి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలల్లో కొత్తగా ముస్తాబు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు . గృహ నిర్మాణ శాఖ సింహాచలం కొత్తగా గృహ నిర్మాణాలకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. మిగిలిన శాఖలు తమ యొక్క శాఖల పురోగతిని సభ్యులకు వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకుంటూ మండల సర్వతోముఖాభివృద్ధి తోడ్పడి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామాల అభివృద్ధి చెందితే తద్వారా మండలం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఎదురైన అధికారులు వాటిని నాయకుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాలూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, ఎంపీడీవో ఎన్ అర్జునరావు. మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతర తేదీలు ఖరారు





**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసియున్న ఉత్తరాంధ్ర గిరిజనుల ఆరాధ్య దేవత శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర తేదీలను ఈరోజు తే11.11.2025 ది మంగళవారం శ్రీ పోలమాంబ అమ్మవారి చెదురు గుడి మండపం నందు కార్యనిర్వహణాధికారి ,గ్రామ సర్పంచ్, మాజీ చైర్మన్ గ్రామ పెద్దలు సమక్షంలో నిర్ణయించడం అయినది. తే 22 .12. 2025 ది సోమవారం శ్రీ పెద్దమ్మవారికి సనప చాటింపు. తే 29 .12. 2025 ది శ్రీ పెద్దమ్మ వారిని గ్రామంలోనికి కొని తెచ్చుట. తే 5. 01. 2026 ది సోమవారం తోలేళ్ల ఉత్సవం. తే 6.01.2026 ది ప్రధాన బుధవారం పెద్దమ్మ వారి అనుపోత్సవం అలాగే చిన్నమ్మ వారి పండగ చాటింపు. 12. 01. 20 26 సోమవారం చిన్నమ్మవారిని గ్రామంలోనికి తీసుకొని వచ్చుట. 26. 0 1. 20 26 సోమవారం తోలేళ్ల ఉత్సవం. 27. 0 1. 20 26 మంగళవారం అమ్మవారి సినిమానోత్సవం. 28. 01. 2026 బుధవారం మంగళవారం పోలమాంబ అమ్మవారి మారు జాతర. అలాగే అప్పటినుండి ఎనిమిది మంగళవారాలు అమ్మవారి జాతర నిర్వహణకు నిర్ణయించడం జరిగినది. మొత్తంగా 10 వారాలు అమ్మవారి జాతర జరుగుతుందని ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి బి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేదుళ్ళ సింహాచలం అమ్మ, ఎంపీటీసీ తీళ్ళ పోలి నాయుడు, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ, చైర్మన్ నైదాన చిన్న తిరుపతి, మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, గెంజి కాశి నాయుడు, వసంతల భాస్కరరావు, రివున్ నాయిలు గిరడ శ్రీనివాసరావు అఖ్యాన నర్సింగరావు, బోర్డు సభ్యులు ఆలయ ఆశాజీలు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీతం కళాశాలలో ఘనంగా నిర్వహించిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు వసంతాలు







**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో 2 బాలికల ఎన్ సి సి బెటాలియన్ సూచనల మేరకు ఎన్ సి సి బాలురు మరియు బాలికల విభాగం ఆధ్వర్యం లో భారత స్వాతంత్ర్య సమర యోధులు లో జాతీయ స్ఫూర్తిని జ్వలింప చేసిన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ బొత్స ఝూన్సీలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ బొత్స ఝూన్సీలక్ష్మి మాట్లాడుతూ వందేమాతరం పాట మన దేశ ఆత్మ అని ఇది మనకు గర్వకారణమని ఈ పాట ద్వారా స్వాతంత్ర్య సమరయోధులు పొందిన స్ఫూర్తిని విద్యార్థులలో కూడా కొనసాగాలని అన్నారు. అందుకో పిలుపు గొంతు శృతి కలుపు అనే పాటతో అలరించి విద్యార్థులతో పాడించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులను దేశము పట్ల గౌరవము కర్తవ్య బోధ మరియు సామాజిక సేవ తపనతో ముందుకు సాగాలని సూచించారు. సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి, అధ్యాపకులు, ఎన్‌సిసి ఆఫీసర్లు లెఫ్టినెంట్ యమ్ వరలక్ష్మి, ప్రశాంత్, ఎన్‌సిసి బాలురు మరియు బాలికల విభాగం,అందరూ సామూహికంగా వందేమాతరం గీతంను ఆలపించారు. అంతరం అందరూ కలిసి వందేమాతరం గీతానికి, భారత దేశానికి గౌరవం తెలియజేసే ప్రతిజ్ఞ చేశారు. దేశభక్తి, ఐకమత్యం సాంస్కృతిక గౌరవం వంటి విలువలను విద్యార్థులలో పెంపొందించుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము.

# గడ్డిమందు త్రాగి వివాహితుడు మృతి



**తగరపువలస, (రాజధాని వార్తలు):** గడ్డిమందు త్రాగి వివాహితుడు మృతి చెందినట్లు భీమునిపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమల రావు తెలిపారు ఇచ్చిన వివరాలు ప్రకారం శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం దూసి గ్రామానికి చెందిన చందక శ్రీనివాస్ (33)కు లావణ్యతో గత ఏడాది ఫిబ్రవరి 29న వివాహం జరిగింది వివాహం జరిగినప్పుడు నుండి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండడంతో లావణ్య ఆరు నెలల క్రితం పుట్టింటికి వెళ్ళిపోయింది అప్పటినుండి శ్రీనివాస్ మద్యానికి బానిసై మూడు నెలల నుండి ఇంటి వద్ద ఖాళీగానే ఉంటున్నాడు సోమవారం ఫార్మా కంపెనీలో పనికి వెళ్తున్నట్లు చెప్పి ఇంటి వద్ద నుంచి వెళ్లాడు కాగా సాయంత్రం నాలుగు గంటలకు శ్రీనివాస్ నారాయణరావుకు ఫోన్ చేసి తగరపువలస జ్యూట్ మిల్ రోడ్డులో ఉన్న రామాలయం వద్ద గడ్డి మందు తాగినట్లు చెప్పాడు నారాయణరావు డ్యూటీ లో ఉండడంతో అతను భార్య సంధ్యకు ఫోన్ చేసి చెప్పాడు వెంటనే ఆమె హుటా హుటానా ఆ స్థలానికి వెళ్లి శ్రీనివాసును చికిత్స నిమిత్తం స్థానిక ఎన్నారై ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు శ్రీనివాస్ తమ్ముడు మరియు కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ కు తీసుకొని వెళ్లారు చికిత్స పొందుతూ అర్ధరాత్రి 12 గంటల సమయంలో శ్రీనివాస్ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు శ్రీనివాస్ తమ్ముడు జగదీష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బొండపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్

### - స్టేషన్ నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్









**గజపతినగరం/ బొండపల్లి, (రాజధాని వార్తలు):** స్థానిక పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ సోమవారం రాత్రి సందర్శించి తనిఖీలు చేపట్టారని ఎస్.ఐ యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. సాధారణ తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ను ఎస్పీ దామోదర్ పరిశీలించారు. స్టేషన్ లోపల గల లాకప్ గదులను, రిజిస్టర్లను, రిసెప్షన్ కౌంటర్‌ను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులపై ప్రజలకు మరింత అవగాహన కలిగించాలని, డ్రగ్స్ నివారణకై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ యు.మహేష్‌కు ఆయన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను ఎస్పి దామోదర్ క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ నిర్వహణ తీరు పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి భవ్య రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ, ఎస్.ఐ యు. మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులను సొంత పిల్లలుగా చూసుకోవాలి

### - కేంద్రాలను మరింతగా అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి - విద్యార్థులను ఆకట్టుకున్న రీతిలో సెంటర్ల నిర్వహణ తీరు ఉండాలి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే





**కరీంనగర్, (రాజధాని వార్తలు):** రామకృష్ణ కాలనీలో అంగన్వాడీ సెంటర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల సందర్శన. అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులను తమ సొంత పిల్లలుగా చూసుకుంటూ అత్యుత్తమ సేవలు అందించాలని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారుల బరువు, రిజిస్టర్లను పరిశీలించటంతో పాటు ప్రీ స్కూల్ పిల్లలతో సంభాషించారు. ప్రీ స్కూల్ ఆక్టివిటీని పరిశీలిం చారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు పనితీరు అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో అంగన్వాడీ కేంద్రాలను తయారు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల సేవలను గర్భిణీలు బాలింతలు, కిషోర్ బాలికలు చేసుకోవాలని కోరారు. విద్య రంగంలో అంగన్వాడీ కేంద్రాలే తొలిమెట్టు అని ఇవి బాగా పనిచేస్తాయని, పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. పిల్లలతో అదనపు కలెక్టర్ కాసేపు ముచ్చటించి వారికి అందిస్తున్న పౌష్టికాహారం ఆహారం వివరాలను సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యా భోదనలు, రైమ్స్ అదనపు కలెక్టర్ ఆలకించారు. ఈ సందర్భంగా పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ విద్యార్థిని విద్యార్థుల సామర్థ్యాలను గమనించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను కలియ తిరిగి డ్రింకింగ్ వాటర్, కిచెన్ షెడ్, ఇతర సౌకర్యాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగిన సూచనలు చేశారు. గ్రామంలో పారిశుద్ధ పనులను పకడ్బందీగా నిర్వహించాలని మురుగు కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలనీ సూచించారు. తీసిన చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు తరలించాలనీ, దోమల వ్యాప్తిని నివారించేలా ప్రజలకు అవగాహన కల్పించాలనీ, వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలనీ అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** చెక్ బౌన్స్ కేసులో ఓ మహిళకు ఏడాది జైలు, 4 లక్షల 53 వేల రూపాయలు జరిమానా విధిస్తూ స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ మంగళవారం తీర్పు చెప్పారు. కార్యాలయ సిబ్బంది అందించిన వివరాల ప్రకారం, పోరాం గ్రామానికి చెందిన కుంచి సన్యాసప్పలనాయుడు తనకు ఇవ్వవలసిన అప్పునకు విజయనగరానికి చెందిన నిమ్మకాయల శకుంతల చెక్కు అందజేశారు. ఈ చెక్కు బౌన్స్ కావడంతో సన్యాసి అప్పలనాయుడు కోర్టును ఆశ్రయించారు. అనేక వాదోపవాదములు అనంతరం మంగళవారం పై విధంగా మెజిస్ట్రేట్ విజయ్ రాజ్ కుమార్ తుది తీర్పు చెప్పారు.

# రోడ్లపై డెబ్రిస్ వేస్తే భారీ జరిమానా

### - సురక్షిత త్రాగునీటిని అందించండి

### - మున్సిపాలిటీలపై సమీక్ష : జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఇష్టానుసారం రోడ్లప్రక్కన డెబ్రిస్ వేసే వారిపట్ల కఠన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఇలా డెబ్రిస్ వేసే వారిని సమీపంలోని సీసీ కెమెరాల ద్వారా గుర్తించాలని సూచించారు. డెబ్రిస్ వేసినట్లు నిర్ధారణ అయినవారికి రూ.లక్షకు తక్కువ కాకుండా జరిమానా విధించాలని స్పష్టం చేశారు. జిల్లాలోని నగరపాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయితీల అధికారులతో కలెక్టరేట్ లో మంగళవారం సమావేశం జరిగింది. ఆయా సంస్థల్లో పారిశుధ్యం, సిబ్బంది, వాహనాలు, చెత్త నిర్వహణ, త్రాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, గృహ నిర్మాణం, అన్న క్యాంటీన్లు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. డెబ్రిస్‌ను రోడ్ల ప్రక్కన పడేయడం వల్ల పర్యావరణానికి నష్టం కలగడమే కాకుండా, వాహనదారులకు సైతం ఇబ్బంది కలుగుతోందని చెప్పారు. పారిశుధ్య సిబ్బంది కూడా దీనిపై నిఘా ఉంచాలని సూచించారు. ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందించాలని ఆదేశించారు. కాలువల్లో త్రాగునీటి పైపు లైన్లు ఉండకుండా చూడాలన్నారు. ప్రతీ మున్సిపాలిటీలో సమగ్ర చెత్త నిర్వహణ అత్యవసరమని స్పష్టం చేశారు. చెత్తను రీ సైక్లింగ్ చేసి, దాని నిర్వహణకు అవసరమైన ఆదాయాన్ని సంపాదించాలని సూచించారు. మురుగునీటి నిర్వహణ కోసం ఎస్టీపీ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలని చెప్పారు. వర్షపు నీటి సంరక్షణ కట్టడాలను ఎక్కువగా నిర్మించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సిపివో పి.బాలాజీ, పబ్లిక్ హెల్త్ ఈఈ టి.జ్యోతి, మున్సిపల్ కమిషనర్లు పి.నల్లనయ్య, అప్పలరాజు, రామలక్ష్మి, శ్రీనివాసరావు, జయరాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**భీమిలి, (రాజధాని వార్తలు):** భీమిలి మండలం చిన్న ఉప్పాడ గ్రామానికి చెందిన మైలపల్లి ఈశ్వరరావు (46) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు భీమునిపట్నం పోలీస్ స్టేషన్ సిఐ బి తిరుమలరావు తెలిపారు వివరాలు ప్రకారం మైలపల్లి ఈశ్వరరావుకు గత 17 ఏళ్ల క్రితం స్రవంతి తో వివాహం అయిందని వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు ఈశ్వరరావు పెయింటింగ్ పనులు చేస్తుంటాడు ఈ మధ్యకాలంలో పనికి వెళ్లకుండా రోజు తాగుతూ ఉండేవాడని సోమవారం పనికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉండి మధ్యాహ్నం రెండున్నర సమయంలో తన భార్యకు పడుకుంటానని చెప్పి బెడ్ రూమ్ కి వెళ్లి తలుపు వేసుకున్నాడని తెలిపారు మధ్యాహ్నం మూడున్నర ప్రాంతంలో ఆయన కుమార్తె బెడ్ రూమ్ తలుపు కొట్టిన తీయలేదని సాయంత్రం ఐదు అయినా గంటలు అయినా తలుపులు తీయకపోవడంతో తలుపు బద్దలు కొట్టి లోపల చూసేసరికి ఈశ్వరరావు సీలింగ్ ఫ్యాన్ కు బెడ్ షీట్ తో ఉరి వేసుకొని కనిపించడంతో వెంటనే స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ కు కబురు చేయగా ఆయన వచ్చిన తర్వాత ఈశ్వరరావును కిందకు దించగా అప్పటికే మృతి చెందినట్లు ఆర్ఎంపీ డాక్టర్ నిర్ధారించారు ఈ విషయాన్ని భీమిలి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయగా పోలీసులు మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రి మార్చురీ కి తరలించారు ఈశ్వరరావు భార్య మైలపల్లి స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# మద్యం దుకాణాలపై ఎక్సైజ్ దాడులు

### - ఏడు సీసాలతో ఒకని పట్టివేత

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలలో మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు జరిపింది. ఈ క్రమంలో జిన్నాం గ్రామంలో 7 మద్యం సీసాలతో బి.రాంబాబు అను వ్యక్తి పట్టుబడ్డాడు. ఈ మేరకు రాంబాబుపై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.జనార్ధన్‌రావు తెలిపారు. అలాగే సర్కిల్ పరిధిలోని గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, మెంటాడ మండలాలలో గల 16 మద్యం దుకాణాల్లో దాడులు చేపట్టామన్నారు. ఈ దుకాణాల్లో మద్యం సీసాల శాంపిల్‌లను సేకరించి, స్పాట్ టెస్ట్ నిర్వహించి మద్యం నాణ్యతను నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్.ఐలు పి. నరేంద్ర కుమార్, పి. శాంతి లక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. భాషా, కానిస్టేబుల్లు వి. అప్పారావు, ఎ. అప్పారావు పాల్గొన్నట్లు తెలిపారు.

# పంచాయతీ రోడ్లపై సమగ్ర నివేదికను తయారు చేయాలి

### - సురక్షిత త్రాగునీటిని అందించండి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని పంచాయితీరాజ్ రహదారులపై వారం రోజుల్లో సమగ్ర నివేదికను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. పీ.ఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్లో మంగళవారం సాయంత్రం సమీక్షా సమావేశం జరిగింది. ఆయా శాఖల్లో అమలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించారు. రక్షిత మంచినీటి పథకాలు, సరఫరా, త్రాగునీటి పథకాల నిర్మాణం, త్రాగునీటి పరీక్షలు, జలజీవన్ మిషన్ తదితర అంశాలను ఆరా తీశారు. కుళాయిల ద్వారా సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న రహదారులు, త్రాగునీటి పథకాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పీఆర్ పరిధిలోని సీసీ, బిటి, డబ్ల్యుబిఎం, మట్టి రోడ్ల స్థితిగతులపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. రోడ్ల పొడవు, వాటి పరిస్థితి, చేయాల్సిన చిన్న, పెద్ద మరమ్మత్తులు, అయ్యే వ్యయం తదితర సమగ్ర వివరాలను అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిపివో పి.బాలాజీ, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కవిత, పలువురు ఈఈలు, డిఈలు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఈనెల 16న కుమ్మర శాలివాహన సంఘం సర్వసభ్య సమావేశం కార్తీక వనభోజనాలు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో 16న బోగోలు మండలం కొండబిట్ర గుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక వనభోజనం మరియు కమిటి సమావేశం జరుగుతుందని జిల్లాలోని కుమ్మర శాలివాహన సంఘం సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని నెల్లూరు జిల్లా కుమ్మర శాలివాహన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెళ్ళూరు శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్తానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా మాజీ రాష్ట్ర సమాచార అధికారి అయిలాపురం రాజా, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం చైర్మన్ పేరేపి ఈశ్వర్, హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో 15 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం జరుగుతుందన్నారు. ఈ వన మహోత్సవానికి నెల్లూరు నుండి బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెల్లూరు కిసాన్ నగర్, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు నుండి ఉదయం 8 గంటలకు ఆర్టిసి బస్సులు బయలుదేరుతాయని ప్రతి ఒక్కరూ ఈ వన మహోత్సవాలలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కుమ్మర శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు కేజేస్ నరసయ్య తాసిల్దార్ ఎం మాల్యాద్రి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






**Yasir vit vidyardhi**

# మున్సిపల్ అధికారులతో వార్డులో పర్యటించిన కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గౌరవనీయులు మున్సిపల్ పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ సహకారంతో నెల్లూరు సిటీ 47వ డివిజన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురితో కలిసి డివిజన్‌లోని పలు ప్రాంతాలను పరిశీలించిన 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ. ఈ సందర్భంగా కార్పొరేటర్ రామకృష్ణ డివిజన్‌లో ఉన్న పలు ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కొరడా వీధి మరియు పలబూత్ ప్రాంతాల్లో డ్రైన్ సమస్యలు, చెత్త పేరుకుపోవడం వల్ల నీరు నిల్వ ఉండడం. చిన్న బజార్ మెయిన్ రోడ్ జై ఆంధ్ర మెడికల్ షాప్ ప్రాంతం, అలాగే కామాటి వీధి నుండి ప్రవహించే డ్రైన్ వాటర్ కల్వర్టులు పాడై ఉండడం. కొరడా వీధి – సవరాల వీధి ప్రాంతాల్లో చెట్లు రోడ్లపైకి వంగి ఉండటం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. డివిజన్‌లోని అనేక ప్రాంతాల్లో రోడ్డు ప్యాచ్‌వర్క్ తక్షణం చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జండా వీధి వాటర్ ట్యాంక్ లీకేజీ కారణంగా ట్యాంక్‌లోని నీరు వృథా అవుతుందని సూచించి వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులను కోరారు. ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ మాధురి ప్రతి అంశాన్ని గమనించి సంబంధిత శాఖాధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చెంగయ్య,వైస్ ప్రెసిడెంట్ మునిశేఖర్,యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, కోటపాటి రాజా, బిఎల్‌సి పిల్లా ప్రసాద్, గణేష్ కుమార్, ఏజాస్, జహూర్ అహ్మద్, భాస్కర్, ముని కుమార్,మునికృష్ణ,సుధ, చంద్ర,సెక్రటరీ దువ్వూరు నరేంద్ర, ఐటిడిపి మహంకాళి సురేంద్ర, సుభాని మైనారిటీ సెల్ జండర్ సెక్రెటరీ ఉమెనహె బేగం, జకీర్, రవి సింగ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గొడ్డటిపాలెంలో 'పొలం పిలుస్తుంది'





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండల, గొడ్డటిపాలెం రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి ఇమ్మడిశెట్టి సత్య ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రబీ 2025-26 సీజన్‌కు అవసరమైన ఎరువుల లభ్యత, ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన సూచనలను రైతులకు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ కొనుగోలు సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం ఖరీఫ్ సీజన్‌కు చెందిన ధాన్యం కొనుగోలును అధికారికంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అంతర్వేది సురేష్, ఏఈఓ శ్రీరామ్, సొసైటీ చైర్మన్ గంటా వీరబాబు, జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తుల సతీష్, వీరం రెడ్డి ముత్యాలరావు, టిడిపి సీనియర్ నాయకులు ఆలమూరి చెన్నారావు, వీరభద్రరావు, ధాన్యం కొనుగోలు సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan